ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంటు ఉభయ సభలు ఈరోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

2. కళాఖారులు ఆధునిక భారతదేశ ప్రతిభ కు, అంకితభావానికి ప్రతిబింబం గా నిలుస్తున్నారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు.

3. 'హర్ ఘర్ తిరంగా ' ప్రచారంలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులు ఈరోజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి ర్యాలీలో పాల్గొన్నారు.

4. భారతదేశం నాల్గవసారి బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో చైనా, రష్యాలు తమ పూర్తి మద్దతును ప్రకటించాయి.

**REV. LS - RS - SINE DIE**

పార్లమెంటు ఉభయ సభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. గత నెల 20న ప్రారంభమైన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు , 25 రోజుల వ్యవధిలో 19 సమావేశాలు నిర్వహించిన తర్వాత నేటితో ముగిశాయి. ఈ సమావేశాల సందర్భంగా ఉభయ సభలు , జాతీయ అంశాలపై చర్చలతో పాటు పలు ముఖ్యమైన బిల్లులు ఆమోదం పొందాయి. కాగా , రాజ్యసభ ఛైర్మన్ సి.పి. రాధాకృష్ణన్ ముగింపు సభలో ముగుంపు ప్రసంగంలో సభలో పదేపదే జరుగుతున్న ఆటంకాలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల గొంతుకను వినిపించడానికి సభ్యులకు లభించిన అవకాశాలను వారు పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోయారని , అయినా సభ వేదిక

ఎల్లప్పుడూ అందుబాటులోనే ఉందని ఆయన అన్నారు.

**బైట్ - సి.పి. రాధాకృష్ణన్**

అంతకుముందు, ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ , రాం లీలా మైదానం లో తన బహిరంగ సభ ముగిసిన తరువాత కొద్ది మంది శుద్ధీకరణ హోమం నిర్వహించారని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే లేవనెత్తారు. మైదానంలో జరిగిన సభలో తాను ప్రసంగించానని , తన ప్రసంగంలో ఏ వర్గాన్ని కాని లేదా మతాన్ని కాని ఉద్దేశించి మాట్లాడలేదని స్పష్టం చేశారు.

**బైట్ - మల్లికార్జున ఖార్గే**

ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖార్గే ప్రస్తావించిన ఈ ఘటనపై విచారణ జరిపిస్తామని కేంద్ర మంత్రి జె.పి. నడ్డా సభకు హామీ ఇచ్చారు. బిజెపికి ఇలాంటి చర్యలతో ఎలాంటి సంబంధం లేదని , ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని నడ్డా స్పష్టం చేశారు.

**బైట్ - జె.పి. నడ్డా**

**NSD**

**RIJIJU – PARLIAMENT**

పార్లమెంట్‌లో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ , ప్రతిపక్షాలు చర్చల్లో పాల్గొనకుండా పారిపోతున్నాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తన ప్రజాస్వామ్యానికి , ముఖ్యంగా పార్లమెంటరీ వ్యవస్థకు మంచిది కాదని అన్నారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో రిజిజు మాట్లాడు తూ... పార్లమెంట్ అనేది చర్చలు , శాసనసభ వ్యవహారాల కోసమేనని , అయితే నిరంతర నినాదాలు , నిరసనలు వర్షాకాల సమావేశాల పనితీరును తీవ్రంగా ప్రభావితం చేశాయని తెలిపారు. ఈ వర్షాకాల సమావేశాల్లో 12 బిల్లులు ఆమోదం పొందినప్పటికీ, అందులో ఒక్క బిల్లుపై మాత్రమే రెండు సభల్లో చర్చ జరిగిందని పేర్కొన్నారు. పదే పదే సభకు ఆటంకాలు కలగడం వల్ల కొత్తగా ఎన్నికైన ఎంపీలు పార్లమెంటరీ అనుభవాన్ని పొందలేకపోయారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

బైట్ ... కిరణ్ రిజీజు, కేంద్ర మంత్రి

**NSD**

**EVE-PREZ--SANGEET-AWARDS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలొ ఈరోజు 2024, 2025 సంవత్సరాలకు గాను 100 మందికి పైగా కళాకారులకు 'సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్‌లు , పురస్కారాలను' అందజేశారు. సంగీతం , నృత్యం, నాటకం, జానపద, గిరిజన కళలు , తోలు బొమ్మలాట, సాంప్రదాయ నాటకం, ఇతర అనుబంధ కళారంగాలలో విశేష సేవలు అందించిన కళాకారులకు ఈ పురస్కారాలు లభించాయి. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. పురస్కార గ్రహీతలు ఆధునిక భారతదేశ ప్రతిభను, అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్నారని కొనియాడారు. మన దేశ సంగీతంలో ఎన్నో వ్యవస్థలు , నృత్యాలలో అనేక శైలులు , జానపద నాటకాలలో లెక్కలేనన్ని రూపాలు ఉన్నాయని రాష్ట్రపతి పేర్కొన్నారు.

బైట్ ... ద్రౌపది ముర్ము, రాష్ట్రపతి

**NSD**

## MINISTERS HAR GHAR TIRANGA

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ సహా పలువురు కేంద్ర మంత్రులు ఈరోజు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 'హర్ ఘర్ తిరంగా' ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని తన నివాసంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ ... ఈ ప్రచారం ప్రతి భారతీయుడి గుండెల్లో దేశభక్తిని , గర్వాన్ని పెంపొందిస్తోందని పేర్కొన్నారు. కోట్లాది పౌరులు త్రివర్ణ పతాకంతో మమేకమై 'ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు దేశమంతా 'హర్ ఘర్ తిరంగా ' ఉత్సవాన్ని జరుపుకుంటోందని మంత్రి జేపీ నడ్డా సామాజిక మాధ్యమం లో పేర్కొన్నారు. విదేశాంగ మంత్రి జైశంకర్ త్రివర్ణ పతాకంతో ఉన్న తన చిత్రాన్ని సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఇతరులు

ఈ సందర్భంగా పిలుపునిస్తూ తమ ఇళ్లపై తిరంగాను ఎగురవేసి, జాతీయ గర్వకారణమైన ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**NSD**

**DAY REHEARSAL**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సన్నాహంలో భాగంగా, ఈరోజు న్యూఢిల్లీలోని ఎర్రకోట వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ పూర్తి స్థాయి రిహార్సల్ జరిగింది. వందేమాతరం 150 సంవత్సరాల వేడుకలను జరుపుకోవడంతో పాటు , "వికసిత్ భారత్ @2047 కోసం యువశక్తి" అనే ఇతివృత్తాన్ని చాటి చెప్పేలా ఈ రిహార్సల్ సాగిందని , వేడుకలలోని సాంప్రదాయ వైభవం , కచ్చితత్వం దేశభక్తి స్ఫూర్తిని ఇది ప్రతిబింబించిందని రక్షణ మంత్రిత్వ శాఖ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది.

**NSD**

**REDDY-MMDR BILL**

పార్లమెంట్‌లో ఆమోదం పొందిన 'గనులు, ఖనిజాల సవరణ బిల్లు' వల్ల ఏ రాష్ట్రం హక్కులను లాక్కోవడం జరగదని, వాటి రాబడికి ఎలాంటి భంగం వాటిల్లదని కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ప్రధాన ఖనిజాల ఉత్పత్తిని పెంచడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. ప్రభుత్వం తెచ్చిన సంస్కరణల వల్ల గనుల రంగం నుంచి రాష్ట్రాల రాబడి వాటా 65 శాతం నుండి 85 శాతానికి, మొత్తం ఆదాయం 23 శాతం పెరిగిందని చెప్పారు. ఖనిజాల లభ్యత , ఉపాధి పెంపు , రాష్ట్రాల ఆర్థిక బలోపేతం , దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం అనే నాలుగు అంశాలపై కేంద్రం ప్రధానంగా దృష్టి సారించిందని మంత్రి వివరించారు.

**NSD**

**HEALTH MINISTRY- WORKSHOP**

న్యూఢిల్లీలో 'అనీమియా ముక్త్ భారత్ అభియాన్'పై కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ రెండు రోజుల జాతీయ వర్క్ షాప్‌ను నిర్వహించింది. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాల నుండి 160 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సవరించిన

అనీమియా ముక్త్ భారత్ వ్యూహాన్ని మరింత బలోపేతం చేయడం , విధానపరమైన నిర్ణయాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంపై ఈ వర్క్ షాప్ దృష్టి సారించింది. ఈ సందర్భంగా కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ మాట్లాడుతూ ... అనీమియా నివారణకు వివిధ ఆరోగ్య కార్యక్రమాలు , మంత్రిత్వ శాఖల మధ్య బలమైన సమన్వయం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా బాధితుల గుర్తింపు , చికిత్స పర్యవేక్షణ కోసం 'అనీమియా ముక్త్ భారత్ అభియాన్' యాప్, పోర్టల్‌ను ప్రారంభించారు.

**NSD**

## INDIA-BRICS CHINA

భారతదేశం నాల్గవసారి 'బ్రిక్స్' కూటమికి అధ్యక్షత వహిస్తున్న సందర్భంగా చైనా , రష్యాలు తమ పూర్తి మద్దతును ప్రకటించాయి. ఈరోజు న్యూఢిల్లీలోని వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిర్వహించిన 'బ్రిక్స్ రాయబారుల రౌండ్ టేబుల్ చర్చా కార్యక్రమం 'లో భారతదేశంలోని చైనా రాయబారి స్యూ ఫీహాంగ్ , రష్యా చార్జ్ డి ఎఫైర్స్ రోమన్ బాబుష్కిన్ పాల్గొన్నారు. సహకారాన్ని మరింత పటిష్టం చేయడానికి ప్రపంచ వ్యవహారాల్లో బ్రిక్స్ కూటమి పాత్రను బలోపేతం చేయడానికి భారత్, ఇతర బ్రిక్స్ సభ్యదేశాలతో కలిసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందని రాయబారి స్యూ తెలిపారు. అలాగే, రష్యా ప్రతినిధి రోమన్ బాబుష్కిన్ మాట్లాడుతూ... బ్రిక్స్ అధ్యక్షుడైన భారత ప్రాధాన్యతలకు మాస్కో మద్దతు తెలుపుతుందనీ చెప్పారు. ప్రాక్టికల్ కోఆపరేషన్ కోసం గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి బ్రిక్స్ ఒక ముఖ్యమైన వేదిక అని అభివర్ణించారు.

**NSD**

### REV. PUNJAB-SUKHBIR BADAL

శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు, పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై మహారాష్ట్రలోని నాందేడ్‌లో దాడి జరిగింది. గురుద్వారా మాతా సాహిబ్ దేవాన్ జీ ముగట్ మెట్లు దిగుతుండగా ఓ వ్యక్తి బాదల్‌ను కత్తితో పొడిచేందుకు ప్రయత్నించాడు. ఈ ప్రమాదంలో ఆయన

కుడిచేతికి గాయాలు కాగా, వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. గురుద్వారాలో సేవకుడిగా పనిచేస్తున్న దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు నాందేడ్ ఎస్పీ డాక్టర్ నీలాభ్ రోహన్ వెల్లడించారు.

**NSD**

**IMD**

ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలకు ఈరోజు అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ హెచ్చరికలను జారీ చేసింది. అలాగే రేపటి వరకు హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, కొంకణ్, గోవా, కేరళ, మాహే, మధ్యప్రదేశ్, ఈశాన్య భారత్ లో భారీ వర్షా లు కురిసే అవకాశం ఉందని తెలిపింది . రాబోయే రెండు రోజుల పాటు జమ్మూ-కాశ్మీర్, రాజస్థాన్, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, అండమాన్ నికోబార్ దీవులలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కొనసాగుతాయని పేర్కొంది.

**NSD**

**NEELAM :: KAVITA DPP 13.08.2026**

**REV. LS - RS - SINE DIE**

Both the Houses of Parliament have been adjourned sine die. The Monsoon session of Parliament, which began on the 20th of last month, concluded today after having 19 sittings spread over 25 days. More from our correspondent.

**(V/C - ANAND/DIPENDRA)**

"***The House witnessed discussions on legislative and national issues during the Monsoon session. Several important Bills including, the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026, the Prevention of Insults to National Honour (Amendment) Bill, the Tribunals Reforms Bill, the Taxation and Other Laws (Amendment) Bill, the National Co-operative Development Corporation (Amendment) Bill, and the Kerala (Alteration of Name) Bill, 2026, were passed. The Parliament also referred the Foreign Contribution (Regulation) Amendment Bill, 2026, to the Joint Parliamentary Committee for further scrutiny. The objective of the Bill is to make the use of foreign contributions more transparent and accountable. However, the session also saw***

***repeated disruptions over the issue of students' protests over the NEET paper leak, alleged police action against protesting students and alleged anomalies in Ayodhya Ram Temple donation. Despite repeated assurance from the government that it is ready for detailed discussion on students' issue, the opposition continued with their protest, disrupting the proceedings of the House. Anand Kumar, Akashvani News Delhi."***

In his concluding remarks, Rajya Sabha Chairman C P Radhakrishnan expressed concern over the repeated disruptions in the House. He said, the floor of the House was open, but the members did not make the fullest use of the opportunities available to them to raise the voice of the people. He however, said, the House managed to fulfil its core legislative duties by passing and returning 12 Bills. Mr Radhkrishnan informed that the House functioned for only 37 hours and 49 minutes, resulting in a productivity of 39.17 per cent.

**(BYTE - C P RADHKRISHNAN)**

Earlier, Leader of Opposition and Congress president Mallikarjun Kharge raised the issue of performing a havan at the Ramlila Maidan in Haldwani, Uttarakhand after his public rally. He said that he had addressed a gathering of people at the venue and had not referred to any community or religion in his speech.

**(BYTE - MALLIKARJUN KHARGE)**

Leader of the House and Union Minister J.P. Nadda today assured the House that the incident referred by Leader of Opposition Mallikarjun Kharge will be investigated. Mr. Nadda made it clear that the BJP does not subscribe to such activities and strongly condemned the incident. He said the BJP National President will look into the matter and assured the House that the matter will be investigated and action will be taken.

**(BYTE - J P NADDA)**

**<>DIPENDRA/ANAND/MAIL/ 1256**

**BS EP-I 13.08.2026**

**HEALTH MINISTRY- WORKSHOP**

Union Ministry of Health and Family Welfare convened a two-day National Workshop on Anemia Mukt Bharat Abhiyaan (AMB) in New Delhi, bringing together over 160 participants from all States and Union Territories. The two day workshop was commenced yesterday. The Ministry said that the

workshop focused on strengthening the implementation of the revised AMB Abhiyaan and translating the seven beneficiaries, seven interventions, seven Institutional mechanisms strategy from policy into effective action on the ground across the country. Speaking on the occasion Union Health Secretary Punya Salila Srivastava, called for stronger convergence across health programmes and closer coordination among ministries to address Anemia comprehensively with better-aligned interventions, screening efforts and service delivery platforms. She also emphasised on the need to strengthen public awareness and extend supplementation efforts beyond pregnancy to younger age groups through a life-course approach. A major highlight of the workshop was the launch of the Anemia Mukt Bharat Abhiyaan Application and Portal, aimed at strengthening beneficiary-level tracking, follow-up and management of Anemia. The digital platform is intended to support tracking of beneficiaries identified through screening for monitoring of treatment and compliance, continuity of care, follow-up until resolution.

**SHIVANG/SAKLEN/ 1722 HRS**

**BS EP-I 13.08.2026**

**INDIA-BRICS CHINA**

China and Russia have reaffirmed their support for India's BRICS presidency this year, as New Delhi chairs the grouping for the fourth time.

Chinese Ambassador to India Xu Feihong and Russia's Charge d'Affaires Roman Babushkin attended a BRICS Ambassadors' Roundtable Discussion hosted by the Vivekananda International Foundation in New Delhi today. Ambassador Xu said China is ready to work with India and other BRICS members to deepen cooperation and strengthen the grouping's role in global affairs. Russia's Roman Babushkin also reaffirmed Moscow's support for India's priorities as BRICS chair, describing the grouping as an important platform for practical cooperation and for advancing the interests of the Global South. The discussion focused on BRICS' role in building a resilient and sustainable global order, with emphasis on inclusivity, multilateralism and South-South cooperation. India's 2026 BRICS chairship is guided by the theme, Building for Resilience, Innovation, Cooperation and Sustainability. BRICS currently brings together eleven major emerging economies, Brazil, China, Egypt, Ethiopia, India, Indonesia, Iran, Russia, Saudi Arabia, South Africa and the United Arab Emirates.

**<><><>SWATI/ANI/1618**

**NEELAM :: KAVITA DPP 13.08.2026**

**RIJIJU - PARLIAMENT**

Union Parliamentary Affairs Minister Kiren Rijiju has accused the opposition of running away from discussions in Parliament when the government was ready for it. He said, the conduct of opposition MPs is not good for democracy, especially for parliamentary democracy. Addressing a press conference in New Delhi, Mr Rijiju said that Parliament is meant for debate, discussion and legislative business, but continuous sloganeering and protests had affected the functioning of the House in the Monsoon session. Mr Rijiju said that 12 Bills were passed during the Monsoon Session, but only one of them was discussed in both Houses. He stated that during this session, productivity stood at 19 per cent in the Lok Sabha and 39 per cent in the Rajya Sabha.

**(BYTE - KIREN RIJIJU)**

The Minister expressed concern that several first-time MPs were unable to gain parliamentary experience because of repeated disruptions.

**<>AKSHIT/DIPENDRA/MAIL/ 1323**

**NEELAM EP-I 13.08.2026**

**MINISTERS HAR GHAR TIRANGA**

Several Union Ministers, including Home Minister Amit Shah, Health and Family Welfare Minister J. P. Nadda, and External Affairs Minister Dr. S. Jaishankar, today joined the Har Ghar Tiranga campaign by hoisting the Tricolour. In a social media post, Union Home Minister Amit Shah said that the campaign is strengthening the sentiments of patriotism and the sense of pride in the hearts of every Indian. After hoisting the Tricolour at his residence in New Delhi, Mr Shah said that crores of citizens are connecting with the Tricolour and strengthening the spirit of Ek Bharat, Shreshtha Bharat. Meanwhile, Union Minister for Health and Family Welfare J. P. Nadda, in a social media post, said that the nation is celebrating the Har Ghar Tiranga campaign following the call given by Prime Minister Narendra Modi. Union External Affair Minister Dr. S. Jaishankar also shared a photograph with the Tricolour on his social media account. Union Coal and Mines Minister G Kishan Reddy has appealed citizens to hoist the Tiranga at their homes and join in celebrating the national pride.

**<><>ABHINAV/ RISHU/ 1409 HRS**

**NEELAM DP-I 13.08.2026**

**DAY IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red color warning for very heavy rainfall to extremely heavy rainfall over Chhattisgarh, Gangetic West Bengal and Odisha for the day. Heavy rainfall is also expected over Himachal Pradesh, Uttarakhand, Uttar Pradesh, Konkan, Goa, Kerala, Mahe, Madhya Pradesh and parts of North East India till tomorrow. The Met Department predicted that thunderstorm and lightning conditions will continue over Jammu-Kashmir, Rajasthan, Jharkhand, Andhra Pradesh, Telangana, Odisha, and Andaman and Nicobar Islands during the next two days. Similar weather conditions are expected over Tamil Nadu, Puducherry, Karaikal, Chhattisgarh, Vidarbha, and Telangana till tomorrow. Furthermore, the Weather Agency has forecast one or two spells of very light rain towards the evening in Delhi today.

**<><>SAMARTH/AMAN/1306 HRS**

**BS EP-I 13.08.2026**

**REDDY-MMDR BILL**

Coal and Mines Minister G Kishan Reddy has said that the Mines and Minerals (Development and Regulation) Amendment Bill passed today by the Parliament will not take away rights from any state and not impact the revenue structure of the state. Addressing media in New Delhi, Mr Reddy said that the Bill is aimed at increasing the production of major minerals. He said, the centre is working for increasing investment and employment in the mining sector through whole of government approach. The Minister said that the share of revenue of the states from the mines sector has increased to 85 per cent from 65 per cent. Mr Reddy said that with the reforms brought by the government led by Prime Minister Narendra Modi the revenue of the states from minerals has increased by 23 percent. He stressed that government is working on four pillars focusing on getting minerals, increasing employment, strengthening the states financially and reducing the import dependencies on coal and minerals.

**<><>SAMARTH/ANUPAM/1755**

Shiromani Akali Dal (SAD) President and former Deputy Chief Minister of

Punjab Sukhbir Singh Badal was attacked in Maharashtra's Nanded this afternoon. Mr. Badal and his wife Harsimrat Kaur were climbing down the steps of Gurudwara Mata Sahib Devaan Ji Mugat when a man tried to stab the SAD Chief. Mr Badal was rushed to a hospital where he received stitches on his right hand and is out of danger. Nanded Superintendent of Police Dr. Nilabh Rohan stated that the attacker, who was a Sevadar in the Gurudwara, has been taken into custody.